**Namaste Telangana**

# త్వరలో 55వేల 'పోస్టల్' పోస్టులభర్తీ

- ఆన్‌లైన్ విధానంలో నియామకం
- భారత పోస్టల్ విభాగం సెక్రెటరీ బీవీ సుధాకర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: దేశవ్యాప్తంగా పోస్టల్ విభాగంలో మొత్తం 55వేల గ్రామీణ డాక్‌సేవక్ పోస్టులను నవంబర్‌లో భర్తీ చేయనున్నట్టు భారత పోస్టల్ విభాగం సెక్రటరీ బీవీ సుధాకర్ తెలిపారు. భర్తీ ప్రక్రియ ఆన్‌లైన్ విధానంలో చేపట్టనున్నామని వెల్లడించారు. నవంబర్‌లో నియామక ప్రక్రియ పూర్తి చేస్తామని తెలిపారు. శుక్రవారం డాక్‌సదన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా పోస్టల్ విభాగం పనితీరు, మరింత మెరుగైన సేవలందించేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామీణ డాక్‌సేవక్ పోస్టుల్లో బ్రాంచ్ పోస్టు మాస్టర్‌కి పదో తరగతి , పోస్ట్ మాస్టర్ కాకుండా డెలివరి సిబ్బందికి ఎనిమిదవ తరగతి విద్యార్హతగా ఉంటుందని చెప్పారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలందించేందుకు వినూత్నమార్పులు తెస్తున్నామన్నారు.